

2లో

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటా

- వైకాపా ఇన్చార్జి తాటిపర్తి

RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

జనవరి : 18 గురువారం సంపుటి : 28 సంచిక : 13

# ఆ ముగ్గురి కలయికతో....పెద్దారవీడు వైసీపీలో ఫుల్ జోష్...!







- ఫలించిన తాడిపత్రి చంద్రశేఖర్ దౌత్యం...!!

అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలో బలమైన క్యాడర్ ఉన్న జడ్పిటిసి ఏరువా చలమా రెడ్డి, మాజీ జెడ్పిటిసి దుగ్గెంపూడి వెంకట్ రెడ్డి, మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి ముగ్గురు నాయకులు తాడిపత్రి చంద్రశేఖర్ సమక్షంలో కలవడం పెద్దారవీడు మండలం వైసీపీ కార్యకర్తలు ,నాయకులలో కొత్త ఉత్తేజం కలిగిస్తుంది.జడ్పిటిసి చలమారెడ్డి,మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి ఇద్దరు మంత్రి అనుచరులుగా గత కొంతకాలంలో మండలంలో వైసీపీ కార్యక్రమాలు చేపడుతున్నారు.మంత్రి సురేష్ తో విభేదాల కారణంగా కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న మాజీ జెడ్పిటిసి దుగ్గెంపూడి వెంకట రెడ్డి, కొత్త ఇంచార్జి తాడిపత్రి చంద్రశేఖర్ నియామాకంతో మరల రాజకీయాలలో స్పీడ్ పెంచారు.వీరు ముగ్గురు పార్టీ కోసం , మంత్రి సురేష్ గెలుపు కోసం గత సార్వత్రిక ఎన్నికల్లో తీవ్రంగా కృషి చేశారు.అనంతరం మంత్రి సురేష్ కు వెంకటరెడ్డి దూరం అయ్యారు.మండల సీనియర్ నాయకులు అందర్నీ కలుపుకొని పోయే విషయంలో కొత్త ఇంచార్జి తాడిపత్రి చంద్రశేఖర్ విజయం సాధించారు అని చెప్పవచ్చును.వీరు కలయికతో మండల వైసిపి పార్టీ కార్యకర్తలో ఫుల్ జోష్ నింపింది.వైసీపీకి కంచుకోట అయిన పెద్దారవీడు మండలంలో గత సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ కన్నా తాడిపత్రి చంద్రశేఖర్ కు అత్యధిక మెజార్టీతో గెలుపొందడం కాయం అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## స్వచ్ఛ మార్కాపురానికి అందరూ సహకరించాలి

- ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం: నూతనంగా ప్రారంభించిన చెత్త సేకరణ ట్రాక్టర్లను అందరూ సద్వినియోగం చేసుకుని స్వచ్ఛ మార్కాపురానికి సహకరించాలని ఎమ్మెల్యే కే పి నాగార్జున రెడ్డి కోరారు. దాదాపు 20 లక్షల రూపాయలతో నూతనంగా మంజూరైన చెత్త సేకరణ ట్రాక్టర్లు, వాటర్ ట్యాంకర్ ను మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ తో కలిసి ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో

2లో

## గుంటక నాగిరెడ్డికి కందుల నివాళి



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణానికి చెందిన గుంటక నాగిరెడ్డి బుధవారం స్వర్గస్తులయ్యారు. జిఎన్ఆర్ గా మార్కాపురం పట్టణంలో నాగిరెడ్డికి మంచి ఇమేజ్ ఉంది. మార్కాపురం కు తొలి దూరవిద్య కేంద్రం తెచ్చి, అనేక మంది కి డిగ్రీలు అందించారు. నాగిరెడ్డి మృతి విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి , వారి భౌతిక దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్,గుంటక చెన్నారెడ్డి, నాగిరెడ్డి తమ్ముడు,రెడ్డి సేవాసంఘం అధ్యక్షుడు గుంటక సుబ్బారెడ్డిలు ఉన్నారు.

## శ్రీ కృష్ణదేవరాయల స్ఫూర్తి తో పనిచేద్దాం




అగ్ని న్యూస్,మార్కాపురం: దేశభాషలందు తెలుగు లెస్స అని ప్రకటించిన మహానుభావుడు, యాదవ వంశ శ్రేష్టుడు శ్రీ కృష్ణదేవరాయలు జయంతిని మార్కాపురం బీసీ భవన్ లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి నాయకులు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు మార్కాపురం లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ నిర్మాణం చేయడాన్ని గురించి, తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని భారతదేశంలో విశ్వాసం చేసిన సందర్భాలను, ఆముక్త మాల్యదలో తాను యాదవ వంశస్తున్నని ప్రకటించుకున్న విషయాన్ని గురించి గుర్తు చేశారు.యాదవ వంశంలో జన్మించిన శ్రీకృష్ణదేవరాయలు మా అందరికీ ఎంతో స్ఫూర్తిదాయకమని ఆంధ్రప్రదేశ్ యాదవ జేఏసీ కమిటీ చైర్మన్ పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదవ యువత పాల్గొన్నారు.

## గొర్రెల మేకల పెంపకం దారుల శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



అగ్ని న్యూస్, దర్శి: ఈనెల 20, 21 తేదీలలో చీమకుర్తి లో జరుగుతున్న గొర్రెల మేకల పెంపకం దారుల ఉమ్మడి జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతి రావు కోరారు. కురిచేడు మండలం గొల్లపాలెంలో పెంపకం దారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ముప్వ శ్రీను, బోరిగొర్ల పెద గాలి వెంకటయ్య, రావులపల్లి గాలయ్య ,ముప్వా పెద్ద సుబ్బారావు, ముప్వా గోవిందు, తెల్ల మేకల ఆంజనేయులు,ముప్వా పిచ్చయ్య, ఆరుబండ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటా - వైకాపా ఇన్చార్జి తాటిపర్తి

అగ్ని న్యూస్, త్రిపురాంతకం: అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు అండగా ఉంటామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. త్రిపురాంతకం మండలం లేళ్లపల్లిలో అగ్నిప్రమాద బాధితులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను అన్ని విధాలాసహాయ సహకారాలు అందిస్తానని,ప్రభుత్వ పరంగా రావాల్సిన నష్టపరిహారాన్ని త్వరితగతిన అందే విధంగాచర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తక్షణ సహాయం కింద ఆయన 3 గృహాల వారికిరూ. 15 వేలు ప్రకారం, ఒక గృహాదారుడికి రూ.20 వేలు, అగ్ని ప్రమాదంలో బూడిదయిన గడ్డివామి యజమానికి రూ.10 వేలు ప్రకారం ఆయన తన సొంత డబ్బులు అం దించారు. రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్దుగ్గెంపూడి వెంకటరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ చల్లా ఎల్లారెడ్డి, మహిళా విభాగం జిల్లా సహాయ కార్యదర్శి సరళ, కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడుదగ్గుల గోపాలరెడ్డి, ఎంపీటీసీలు చిన్నకొండు పేరిరెడ్డి, ఎస్. సబ్బారావు పాల్గొన్నారు.

## స్వచ్ఛ మార్కాపురానికి అందరూ సహకరించాలి

మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు బుశ్శెట్టి నాగేశ్వరావు, సిరాజ్, కొత్త కృష్ణ, హర్షిత బాబి, కాటమయ్య, చిన్న శిక్షావలి, కరీంష, మారం రెడ్డి కృష్ణారెడ్డి, కమిషనర్ రవీంద్ర, డీఇ సుభాని, వైఎస్ఆర్ సీపీ నాయకులు ముత్తా రెడ్డి వెంకట రెడ్డి, ఉత్తమ్ కుమార్, రోజ్ లిడియా తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి




### - బీజేపీ నాయకులు కృష్ణారావు

అగ్ని న్యూస్,మార్కాపురం: కేంద్ర ప్రభుత్వ సంకల్ప యాత్ర మార్కాపురం మండలంలోని శివరాంపురం గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు పి వి కృష్ణారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకొని నిరుద్యోగ సమస్యను నిర్మూలించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి లక్ష కోట్ల బడ్జెట్ ను రైతుల కోసమే ఇస్తుందని 90 శాతం సబ్సిడీతోఎరువులు,పురుగు మందులను కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తుందని, రైతులందరూకూడా సద్వినియోగం చేసుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, బిజెపి నాయకులు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, మస్తాన్ వలీ, యువతీ యువకులు పాల్గొన్నారు.

## వెంకటగిరి బహిరంగసభ ఏర్పాట్ల పరిశీలనలో తాళ్ళపల్లి



అగ్ని న్యూస్, మార్కాపురం: తిరుపతి పార్లమెంట్ పరిధిలోని వెంకటగిరి నియోజకవర్గంలో శుక్రవారం నాడు జరగబోయే నారా చంద్రబాబు నాయుడు రా కదలి రా భారీ బహిరంగసభ ఏర్పాట్ల గురించి సర్వేపల్లి నియోజకవర్గం మనుగోలు మండల పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.టీడీపీ పార్టీ నాయకులతో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి పరిశీలకులుగా మాజి ఎమ్మెల్యే దివిశివరామ్,రాష్ట్ర పార్టీ కార్యదర్శి పెంచలరావు, ప్రకాశంజిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, మండల పార్టీ ప్రెసిడెంట్ రామకృష్ణ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు బూత్ కన్వీనర్స్ మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వాలంటీర్లు బాగా పని చేసి పేరు నిలపాలి - ఎమ్మెల్యే



అగ్ని న్యూస్,మార్కాపురం: నూతనంగా ఎంపికైన వాలంటీర్లు బాగా పని చేసి పేరు నిలపాలని ఎమ్మెల్యే కే పి నాగార్జున రెడ్డి తెలిపారు.పట్టణ పరిధిలో నూతనంగా ఎంపికైన వాలంటీర్ లకు బుధవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళి కృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, కౌన్సిలర్లు, కమీషనర్ రవీంద్ర, అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణను జయప్రదం చేయాలి - ఎమ్మెల్యే కేపీ



అగ్ని న్యూస్,మార్కాపురం: 19 న విజయవాడలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సామాజిక న్యాయ మహా శిల్పం ఆ విష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శాసన సభ్యులు కేపీ నాగార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఎ మ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తర్లుపాడు మండల ప్రజాప్రతి నిధులు పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొనేలా కృషి చేయాలని, విగ్రహ ఆ విష్కరణలో అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులు, కార్యక ర్తలకు దిశానిర్దేశం చేశారు.

## షర్మిలమ్మ రాకతో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తథ్యం

### ఏ పి కాంగ్రెస్ పార్టీ - నియోజకవర్గ సమన్వయకర్త సయ్యద్ జావిద్ అన్వర్



అగ్ని న్యూస్,మార్కాపురం:దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె షర్మిలమ్మ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా, సిడబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులుగా గిడుగు రుద్రరాజు నియమితులైన సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టి సమన్వయ కర్త జావీద్ అన్వర్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జావిద్ అన్వర్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల తరపున ముందుగా ఆమెకు అభినందనలు తెలిపారు.గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం పాదయాత్ర చేసి పార్టీ కోసం ఎంతో కష్టపడి కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకురావడానికి ఎంతో కృషి చేశారని రాజశేఖర్ రెడ్డి పార్టీ పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. రాహుల్ గాంధీ ని ప్రధానిగా చూడడమే తమ లక్ష్యం అని పలుమార్లు చెప్పారని, ఆయన ఆశయ సాధన కోసం షర్మిలమ్మ వైయస్సార్ ఎంతో ప్రేమించే కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆయన బిడ్డగా వారసత్వం కంటే ఆయన ఆశయాలనుకూడా వారసత్వం వర్తిస్తుంది అని చెప్పకనే చెప్పినట్టు అయ్యిందని తెలిపారు. వైయస్సార్ ఆశపడ్డట్టు ఆయన కోరికను నెరవేర్చడం కోసం రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి చేయడం కోసం తాను కూడా తనవంతు కృషి చేయడం కోసం షర్మిలమ్మ ముందుకు రావడం,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని,షర్మిలమ్మ నాయకత్వం లో పార్టీ పూర్వవైభవం సాధిస్తుంది అనడంలో ఎలాంటి అతియోశక్తి లేదని తెలిపారు. పశ్చిమ ప్రకాశానికి వరప్రసాదిని వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఎద్దేవా చేశారు. జిల్లా అవడానికి అన్ని వసతులు ఉన్న మార్కాపురాన్ని జిల్లా చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గం లోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. షర్మిలమ్మ నాయకత్వంలో కచ్చితంగా ఈ సారి జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ లో ఎవరూ ఊహించని ఫలితాలను సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపారు. అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని సమన్వయకర్త జావీద్ అన్వర్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త జావీద్ అన్వర్, రైతు సంఘం నాయకులు గాలి వెంకటరామిరెడ్డి, తిరుమల శెట్టిరామయ్య, శీలం రామకృష్ణ రెడ్డి, న్యాయవాదులు నూతలపాటి దేవరాజ్, షేక్ మతిన్ భాష, చిలక చక్రవర్తి,అబ్దుల్ సలాం, మండల నాయకులు బొగ్గు రామిరెడ్డి, షేక్ బడే సాహెబ్, పట్టణ నాయకులు షేక్ ఇస్మాయిల్, కభీర్, నాగూర్ వలి, రిజ్వాన్, కళ్యాణ్, విశ్రాంత ఉద్యోగి గరికపాటి అంకయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## సి యం జగన్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను

### - తాటిపర్తి చంద్రశేఖర్



అగ్నిన్యూస్, పెద్దారవీడు: సి యం వైఎస్ జగన్ తనపై ఉంచిననమ్మకాన్ని వమ్ము చేయనని యర్రగొండపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తాటిపర్తి చంద్ర శేఖర్ తెలిపారు. నూతనంగా యర్రగొండపాలెం ఇన్చార్జిగా నియమితులైన తాటిపర్తి చంద్రశేఖర్ ను యర్రగొండపాలెం పార్టీ కార్యాలయంలో పెద్దారవీడు జడ్పిటిసి ఏరువా చలమారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య,మాజీ ఎంపీపీ ఏరువ చిన్న కోటిరెడ్డి, మండల సీనియర్ నాయకులువల్లెల ఈశ్వర్ రెడ్డి, చిమట వెంగయ్య, వేమా దాసయ్య, వెంకటరెడ్డి సర్పంచులు నాగరాజు, కీరా నాయక్పొందుగుల వెంకటరెడ్డి ,ఎంపీటీసీలు మూఢమంచు రాజారావు, వెంకటేశ్వర రెడ్డి, దూదేకుల పకీరయ్య సర్పంచులు, ఎంపీటీసీలు, మండల పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, సుమారు పది కార్లలో వెల్లి గజమాలతోసత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ మండల పార్టీ నాయకులు అందరూ కలిసి రావడం ఆనందంగా ఉందని, రెట్టింపు ఉత్సాహం తో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పనిచేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యర్రగొండపాలెం ఇన్చార్జిగా నియమించడం ఆనందంగా ఉందన్నారు.యర్రగొండపాలెం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.తనను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దారవీడు మండల నాయకులు, కార్యకర్తలుకి తాటిపర్తి చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారీగా పెద్దారవీడు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3వ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని 3వ సచివాలయం పరిధిలో 3,4,6,7,8 వార్డ్ లలో అర్బన్ హెల్త్ సెంటర్ నందు జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం శాసనసభ్యులు కే పి నాగార్జున రెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళి కృష్ణ , డి యం హెచ్ ఓ రాజ్యలక్ష్మి , డిప్యూటీ డి యం హెచ్ ఓ రాహుల్ , డి ఈ సుభానీ ,కౌన్సిలర్ లు భాగ్యలక్ష్మి,శిరాజ్, ఏ ఎన్ యం లు, ఆశా వర్కర్లు ,సచివాలయం సిబ్బంది,వాలంటీర్ లు పాల్గొన్నారు.

## పశు వైద్యశాలను తనిఖీ చేసిన జడ్పీటిసి



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: మండలంలోని ప్రభుత్వ పశు వైద్యశాలను జడ్ పి టి సి అక్కిదాసరి ఏడుకొండలు బుధవారం తనిఖీ చేశారు. ఆ సమయంలో స్టాఫ్ ఎవరు లేకపోవడంతో ,డ్యూటీ రిజిస్టర్ ని చెక్ చేసి ,డ్యూటీ రిజిస్టర్లు అందరూ వచ్చినట్టు ఎంట్రీస్ వేయడంతో డ్యూటీ డాక్టరు రాజ్యలక్ష్మి ని ఫోన్ చేసి ఎక్కడున్నారని అడిగారు. డాక్టర్ సమాధానం చెబుతూ నేను గార్లదిన్నెలో ఉన్నానని చెప్పారని అంతే గాక స్టాక్ అసిస్టెంట్ వారిపై విచారించగా వి రాజ్యలక్ష్మి పిల్లలని వదిలి పెట్టడానికి వెళ్లారని తెలిసిందన్నారు. బుధవారం తనిఖీ చేసి డ్యూటీ కి రాకుండా డ్యూటీలో ఉన్నట్టు రిజిస్టర్లో ఎంటర్ చేస్తున్న వారిపై గొట్లగట్టు ప్రభుత్వ పశు వైద్యశాలలో జరుగుతున్న తతంగం పొదిలి అసిస్టెంట్ డైరెక్టర్ కు ఫోను ద్వారా కంప్లైంట్ చేసి తక్షణమే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు జడ్పీటిసి తెలిపారు

## సబ్ కలెక్టర్ రాహుల్ తో భేటీ అయిన డా.కనకదుర్గ



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం సబ్ కలెక్టర్ ను శ్రీశైలం దేవస్థానం దర్మకర్త, మార్కాపురం మునిసిపల్ కౌన్సిలర్ డాక్టర్ చప్పల్లి కనకదుర్గ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె శ్రీశైలం దేవస్థానం డైరీ, క్యాలెండర్ ను సబ్ కలెక్టర్ రాహుల్ మీనా కు అందచేశారు. శ్రీశైల దేవస్థానం దర్శనానికి రావాలని డాక్టర్ కనకదుర్గ, సబ్ కలెక్టర్ ను కోరారు.

# అధికారంలోకి రాగానే ఇల్లు కట్టించి ఇస్తాం



## - టీడీపీ ఇంచార్జి ఎరిక్షన్ బాబు

## - 25 వేల రూపాయల తక్షణ ఆర్థిక సహాయం

అగ్ని న్యూస్, త్రిపురాంతకం: మండలంలోని లేళ్ళపల్లి గ్రామంలో మంగళవారం ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలిన సంఘటనలో నాలుగు ఇండ్లు పూర్తిగా,మరో ఇల్లు పాక్షికంగా దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది.ఎర్రగొండపాలెం నియోజక వర్గ టిడిపి ఇంచార్జి గూడూరి ఏరీక్షన్‌బాబు మంగళవారం సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకొని సర్వం కోల్పోయిన బాధితులను పరామర్శించి,టీడీపీ పార్టీ వారికి ఎల్లవేళలా అండగా ఉంటుందని, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇండ్లు కాలిపోయిన వారికి టీడీపీ ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇస్తుందని ఆయన వారికి భరోసా ఇచ్చారు.అనంతరం ఇండ్లు కాలిపోయి సర్వం కోల్పోయిన వారికి 25,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన వారికి అందించారు.గ్రామానికి చెందిన దూదేకుల సిద్దమ్మ ఇంట్లో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలెండర్ పేలి మంటలు వ్యాప్తి చెంది అనంతరం ఆ మంటలు చుట్టు ప్రక్కల ఉన్నా ఇండ్లకు విస్తరించి, చేవూరి గురవమ్మ, చేవూరి విజయమ్మ,దూదేకుల కాశిం బీ అను వారికి చెందిన నాలుగు ఇండ్లు పూర్తిగా కాలిపోగా, దూదేకుల సిద్ధయ్యకు చెందిన ఇల్లు పాక్షికంగా కాలిపోయింది.తదుపరి ఆ ఇండ్లను అనుకోని ఉన్న దుద్దేల సుబ్బారెడ్డికి చెందిన రెండు ట్రక్కుల వరి గడ్డి కాలి బుడిదైనది. ఈ ప్రమాదంలో సుమారు నాలుగు లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు స్థానికులు తెలిపారు. ఎరిక్షన్ బాబు వెంట త్రిపురాంతకం మండల టీడీపీ అధ్యక్షులు మేకల వలరాజు యాదవ్,లేళ్లపల్లి గ్రామ అధ్యక్షులు, నాయకులు ఉన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# కొండపిలో విజయం నాదే

## - మంత్రి సురేష్

అగ్ని న్యూస్, ఒంగోలు: కొండపి నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో విజయం నాదే అని, నియోజకవర్గ ఇన్చార్జ్జి, మంత్రి సురేష్ స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం సింగరాయకొండ మండలం వైసీపీ నాయకుల విస్తృతస్థాయి సమావేశంలోఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కార్యకర్తలను నాయకులను ఆయన కోరారు. దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు జరుగుతున్నాయని సంక్షేమ పథకాల సారథి వైయస్ జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో పట్టం కట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.












Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)